తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 232
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 06-04-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



# పంటలకు నీళ్లు రాకుండా ఎలా ఆపుతారో చూద్దాం

## ఎన్నికల తర్వాత మేడిగడ్డకు 10వేల మంది రైతులతో కలిసి ముట్టడి

- పోరాటానికి రైతులంతా సిద్ధంగా ఉండాలని కెసిఆర్ పిలుపు

**జయభేరి, కరీంనగర్ ఏప్రిల్ 5 :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పర్యటన కొనసాగుతున్నది. మొదట కరీంనగర్ రూరల్ జిల్లా ముగ్దుంపూర్‌లో వర్షాభావంతో ఎండిన పంటలను ఆయన పరిశీలించారు. పంట నష్టంపై ఆరా తీశారు. రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్దుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. మంచినీళ్లకు కూడా గోస వుతుందని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటిపోయాయని మరో రైతు తెలిపారు.
స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లిలో పర్యటించారు. గులాబీ దళపతికి రైతులు ఎండిపోయిన వరిపైరుని చూపిస్తూ గోడును మొరపెట్టుకున్నారు.
ఈ సందర్భంగా కేసీఆర్ అన్నదాతలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎన్నికల తర్వాత మేడిగడ్డకు 10వేల మంది రైతులతో కలిసి ముట్టడికి వెళ్దామని పిలుపునిచ్చారు. పంటలకు నీళ్లు రాకుండా ఎలా ఆపుతారో చూద్దామని.. పోరాటానికి రైతులంతా సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం శాభాష్‌పల్లి వద్ద మధ్య మానేరు జలాశయాన్ని పరిశీలించారు.

# బీరు.. ఫుల్ డిమాండ్



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 5 :**

సమ్మర్ వచ్చిందంటే చాలు.. కూల్ కూల్ ఐస్ క్రీంలు, కూల్ డ్రింకులకు ఎంత డిమాండ్ ఉంటుందో.. అంతకు రెట్టింపు డిమాండ్ బీర్లకు ఉంటుంది. సాధారణంగా మద్యం ప్రియుల్లో ఒకరికి విస్కీ ఇష్టమైతే మరొకరికి బ్రాండీ నచ్చుతుంది.. ఇంకొకరికి వొడ్కా నచ్చుతుంది. ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో రకం ఇష్టముండగా.. వేసవి వచ్చేసరికి మాత్రం మద్యంప్రియులంతా చల్లచల్లని బీర్లకే జై కొడుతుంటారు. ఏ చిన్న అకేషన్ వచ్చినా కాటన్లు కాటన్లు బీర్లు ఖాళీ చేసేస్తుంటారు. బయట ఎండలు మండిపోతుంటే.. లోపల ఓ చల్లని బీరేస్తే ఉంటది నా సామిరంగా అంటూ మద్యంప్రియులు మిగతావారికి కూడా నోరూరిస్తూంటారు. అయితే.. ఇప్పుడు మద్యం ప్రియులకు బ్యాడ్ న్యూస్ వినిపించింది.
ఈ వేసవిలో బీర్లు వేస్తూ చిల్ అయ్యే ఛాన్స్ మందుప్రియులకు దొరకటం కష్టంగా మారనున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలోని మద్యం డిపోకు బీర్ల సరఫరా చాలా వరకు నిలిచిపోయింది. వచ్చిన నిల్వలను డిపో పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లకు రేషియో పద్ధతిన సరఫరా చేస్తుంటారు. ఇప్పటికే బీర్ల కొరత ఏర్పడగా.. కొద్ది రోజుల్లో మరింత తీవ్రం కానున్నట్లు అంచనా వేస్తున్నారు.
గతంలో పలు కంపెనీలు సర్కార్ లిక్కర్ గోదాంలకు సరఫరా చేసిన బీరు నిల్వలకు ఇప్పటికీ బకాయిల చెల్లించలేదని.. అందులో ఇప్పుడు కొత్తగా సరుకు రావటల్లేదని చెప్తున్నారు. గుడిపేట లిక్కర్ డిపో పరిధిలో మొత్తం 135 మద్యం దుకాణాలు, 28 వరకు బార్లు ఉన్నాయి. సమ్మర్ సమయంలో వీటిల్లో పెద్దఎత్తున బీర్ల అమ్మకాలు సాగనున్నాయి. గతేడాది మార్చిలో సుమారు 2 లక్షల వరకు బీర్ల కేసులు అమ్మినట్టు లెక్కలు చెప్తున్నాయి. ఈ ఏడాది మార్చిలో 1.80 లక్షల వరకు బీరు కేసులు మాత్రమే అమ్మకాలు జరిగాయి. గత ఏడాది బీరు కేసులు మద్యం దుకాణాల డిమాండ్కు అనుగుణంగా సరఫరా జరిగి డిపోలో లక్షల కేసుల నిల్వలు ఉండేవి. ఇప్పుడు బీరు కేసులు వచ్చినవి వచ్చినట్లు విక్రయిస్తుండగా.. డిపోలో నిల్వలు ఉండడం లేదు. ఈ లెక్కన డిమాండ్కు తగిన విధంగా సరఫరా లేదని తెలుస్తోంది.



# వార్తలు సమాప్తం

- తెలుగు తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు..
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి..

**జయభేరి, హైదరాబాద్ :**

1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్లో మొదటి సారిగా శాంతి స్వరూప్ తెలుగులో వార్తలు చదవడం మొదలు పెట్టి.. దాదాపు పదేళ్ల పాటు ఎటువంటి టెలీప్రాంప్టర్ లేకుండా స్పష్టంగా తెలుగులో వార్తలు చదివి వినిపించారు. న్యూస్ రీడర్గా చెరగని బుల్లి తెరపై చెరగని ముద్ర వేశారు. ఇంకా చెప్పాలంటే శాంతి స్వరూప్ పేరుని అప్పటి తరం నేటికీ గుర్తు చేసుకుంటారు. 2011లో పదవీ విరమణ చేశారు. అప్పటి వరకూ వార్తలు చదువుతూనే ఉన్నారు.
తెలుగు తొలి న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మరణించారు. రెండు రోజుల క్రితం గుండె నొప్పితో హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. చికిత్స పొందుతూ ఈ రోజు తుదిశ్వాస విడిచినట్లు శాంతి స్వరూప్ కుటుంబ సభ్యులు తెలిపారు. శాంతిస్వరూప్ మృతితో పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఫ్యామిలీ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.
ఆయన తెలుగులో వార్తలు చదివే సమయంలో ఎటువంటి టెలీప్రాంప్టర్ ఉండేది కాదు. కేవలం పేపర్ మీద రాసి ఉన్న వార్తలు చదివి వినిపించేవారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్లో మొదటి సారిగా శాంతి స్వరూప్ తెలుగులో వార్తలు చదవడం మొదలు పెట్టి.. దాదాపు పదేళ్ల పాటు ...మిగతాది 2 లో

# కాంగ్రెస్ లో చేరిన శ్రీశైలం గౌడ్



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 5 :**

బీజేపీ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ కాంగ్రెస్లో జాయిన్ అయ్యారు. పార్టీ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఓ సారి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. ఆ ప్రాంతంలో గట్టి పట్టుకున్న నేత కూడా. మాస్ లీడర్గా కూన ...మిగతాది 2 లో


# అసెంబ్లీకి రాలేదు..

## పంటపొలాలలో తిరుగుతున్న కేసీఆర్

- మంత్రి పొన్నం ప్రభాకర్

**జయభేరి, హైదరారాబాద్ :**

ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పంట పొలాల సందర్శనకు బయలుదేరారు. శాసనసభ సమావేశంలో చర్చకు రాకపోయినా ప్రతిపక్ష నాయకుడిని అనే బాధ్యత తో పంట పొలాలు తిరుగుతున్న మీకు మా ప్రభుత్వం తరపున పంట పొలాలకు ఇబ్బంది ఉంటే చూపెట్టండని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. భూగర్భ జలాలు అడుగంటాయి.. రైతులకు నష్టం జరిగిందంటే వర్షాభావ పరిస్థితులే కారణం. ప్రాజెక్టులో పై మీరు ఎప్పుడు చర్చకు రమ్మన్న రావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు అధికారం నుండి దిగేనాటికి ఉన్నప్పుడు ఇప్పుడు ప్రాజెక్టుల వారీగా నీటి లభ్యత నీటి నిల్వలు పై చర్చిద్దామని అన్నారు.



ఈరోజు తాగు ,సాగు నీటికి వాటిని ఎలా వాడమో స్పష్టంగా చెప్పడానికి, చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కరువు కాంగ్రెస్ తెచ్చింది అంటే మీరు అనుభవజ్ఞులు.. ఇలా అర్థం లేకుండా మాట్లాడడం ...మిగతాది 2 లో



# కవితను ప్రశ్నించనున్న సీబీఐ

**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 :**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి ...మిగతాది 2 లో



# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తేవాలి

- హరీష్ రావు

**జయభేరి, మెదక్:**

మెదక్ పార్లమెంటు నియోజకవర్గ పాపన్నపేటలో బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.
మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడాతూ మన పార్టీ పటిష్టంగా ఉంటేనే విజయం సాధ్యం. విభేదాలు పక్కన పెట్టాలి. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో చర్చకు పెట్టాలి. ప్రజల కోసం కష్టపడే మన అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి. మెదక్ జిల్లా చేసి మెదక్కు రైలను, మెడికల్ కాలేజీని తెచ్చింది కేసీఆర్. ఏడుపాయల అమ్మవారికి కేసీఆర్ శాంక్షన్ చేసిన వంద కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం వాపసు తీసుకుంది. అభివృద్ధి చేయకుండా అడ్డుకోవడం ఏంటి? ఎన్నికల హామీలు అమలు ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## అసెంబ్లీకి రాలేదు..

సరికాదు. కరువుకు బీఆర్ఎసో, కాంగ్రెస్ కారణం కాదు. మీరు రాజకీయంగా నిజంగా బీజేపీ తో లేనట్లయితే తెలంగాణ ప్రయోజనాలు రైతుల ప్రయోజనాలను కాపాడినట్లయితే కాంగ్రెస్ పార్టీ కేంద్రం మీద ఒత్తిడి తేవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. మీరు రండి కలిసి వెళదాం. ఉత్తర భారతంలో ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఆదుకున్నటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. తెలంగాణలో నీటి లభ్యత, భూగర్భ జలాలు అడిగినటువంటి అనేక సంఘటనలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి మీరు కూడా రావలసిందిగా కోరుతున్నాం.. భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఏది పడితే అది మాట్లాడుతున్నాడు.. రైతుల దగ్గర మొసలి కన్నీరు కారుస్తూ దీక్షలు చేస్తున్నాడు. మీరు కూడా రండి దీక్ష గల్లీలో కాదు ఢిల్లీలో నరేంద్ర మోడీ దగ్గర చేయాలి. మోడీ తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదు తెలంగాణ రైతన్న ఆదుకునే ప్రయత్నం చేయలేదు. తెలంగాణకు జాతీయ ప్రాజెక్టు ఇయ్యలేదు మీరు ఎప్పుడు అడగలేదు. మీకు జాతీయ ప్రాజెక్టు అడిగే ధైర్యం కూడా లేదు. రైతుల ప్రయోజనాల గురించి మీరు ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీతో కలిసి తెలంగాణ ప్రయోజనాలను నరేంద్ర మోడీ దగ్గర అడుగుదాం. మాకు కేంద్రంతో కొట్లాడి ఆలోచన లేదు ఎటువంటి భేషాజాలం లేదు కేంద్రం సహకారం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

మధ్యవర్తిగా అధికారంలో ఉన్న పార్లమెంట్ సభ్యుడిగా మీరు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మిగతా నాయకత్వం ముందుకు రండి.. రాష్ట్ర ప్రయోజనాల దృశ్యా కేంద్రంపై ఒత్తిడి తేవడానికి కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. కెసిఆర్ పర్యటన చేసుకోవచ్చు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వానికి సూచనలు చేసే అవకాశాన్ని ఇస్తున్నాం. నియంతృత్వంగా ఎక్కడ వి. వహరించడం లేదు స్వేచ్ఛగా తిరగవచ్చు. మా అధికారులు కూడా మీకు సహకరిస్తారు. కాంగ్రెస్ పార్టీ గా డిమాండ్ చేస్తున్న మీరు పొలాల్లోకి వెళ్లి అక్కడ ఇక్కడ ఎండిపోయిన వాటిని కోసుకొచ్చి రోడ్లమీద వేసి రాజకీయ నాయకుడు హోదాకు తగిన విధంగా బిహేవ్ చేయడం లేదని అన్నారు. రైతులను ఆదుకునే ఆలోచన ఉంటే కేంద్రం దగ్గరికి వెళ్దాం కేంద్రంతో కొట్లాడి ప్రకృతి వైపరీత్యం కింద కరువుకు సంబంధించి నిధులు తెచ్చుకుందాం అందుకు సహకరించాలని కోరుతున్నా. మాజీమంత్రి సిరిసిల్ల శాసనసభ్యుడు కేటీఆర్ నేతన్నల మీద కాంగ్రెస్ కి ఎందుకు ఇంత కక్ష అంటున్నారు. 3 నెలల్లో మేము ఎం కక్ష చేసాం కేటీఆర్. మీరు గతంలో బతుకమ్మ చీరల పెండింగ్ పైసలు ఇయ్యక వాళ్ళు ఇబ్బంది పడుతుంది మీరు చేసిన పాపమే కదా అని నిలదీసారు. వాళ్ళకి 24×7 ఉపాధి ఉండే విధంగా టేస్కోని పటిష్టం చేస్తూ రాష్ట్రంలో అవసరమున్న ప్రతి బట్ట నేతన్నల దగ్గర కొనుగోలు చేయాలని నిర్ణయం మేము తీసుకున్న. నేతన్నలకు విజ్ఞప్తి చేస్తున్నాం రాజకీయ చట్రంలో పడకండి. కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. పాత బకాయిలు ఉన్నప్పటికి మా ప్రభుత్వం మీ పేమెంట్ చేస్తాం.. బతుకమ్మ చీరల పేరు మీద కొంత మంది బినామీలకూ మాత్రమే లబ్ది జరిగిందనె ఆరోపణలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ చీరల కంటే ఎక్కువగా కార్మికునికి, యజమానికి పని ఉండే విధంగా కాపాడే బాధ్యత మాది. 3 నెలల్లో మేము మొత్తం వస్త్ర పరిశ్రమ ముంచేసినట్టు మాట్లాడితే మీకు తగదు. మీకు ఏమైనా బాధ్యత గల సలహాలు ఇవ్వాలనుకుంటే ఆ జిల్లా మంత్రి గా మీకు సహకరించడానికి నేను ఉన్నా. గీతన్న నేతన్నా వేరు కాదు మీకు అండగా ఉక్కు కవచంలా ఉండే బాధ్యత నాది. మీ కష్టం నా కష్టంగా భావించి మీకు అండగా ఉంటానని అన్నారు.

## వార్తలు సమాప్తం

ఎటువంటి టెలీప్రాంప్టర్ లేకుండా స్పష్టంగా తెలుగులో వార్తలు చదివి వినిపించారు. న్యూస్ రీడర్గా చెరగని బుల్లి తెరపై చెరగని ముద్ర వేశారు. ఇంకా చెప్పాలంటే శాంతి స్వరూప్ పేరుని అప్పటి తరం నేటికీ గుర్తు చేసుకుంటారు. 2011లో పదవీ విరమణ చేశారు. అప్పటి వరకూ వార్తలు చదువుతూనే ఉన్నారు. లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డును శాంతి స్వరూప్ అందుకుంటారు. శాంతి స్వరూప్ మృతితో తెలుగు వార్తా ప్రసార రంగంలో ఒక శకం ముగిసినట్లు అయింది. లెజెండరీ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ను కోల్పోయినట్లు తెలుగు వార్తా ప్రసార ప్రపంచం సంతాపం వ్యక్తం చేసింది. స్వరూప్ మరణం తెలుగు మీడియాకు మాత్రమే కాదు అందరికీ తీరని లోటు అని చెప్పారు.

## ప్రజల్లోకి తేవాలి



చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదు. బాండ్ పేపర్ మీద రాసిచ్చిన హామీలను కూడా అమలు చేయలేదు. నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేటు ముంచిన్రు. డిసెంబర్ 9న 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ మాట నిలబెట్టుకోలేదు. బ్యాంకులు రైతులకు నోటీసులు పంపుతున్నాయి. రైతులు కష్టాల పాలయ్యారు. కోతలరాయుడు రేవంత్ వడ్లకు 500 బోనస్ ఇచ్చి 2500కు కొంటానన్నాడు. యాసంగి వడ్లకన్నా ఇవ్వాలి కదా. వ్యవసాయం మీద దృష్టి పెట్టమంటే రాజకీయ వలసలపై దృష్టి పెట్టిండని అన్నారు. వందరోజుల్లో అమలు చేస్తామన్న హామీలను అమలు చేయని కాంగ్రెస్కు ఎన్నికల్లో చురుకు పెట్టాలి. ఎన్నికల ముందు రైతుబంధు పడుతుందని నేను చెప్తే కాంగ్రెస్ ఈసీ దగ్గరికి వెళ్లి ఆపించింది. ఆ పైసలూ పోయాయి. రైతుబంధు కింద పెంచుతామని చెప్పిన 15వేలూ రాలేదు. కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు. కేసీఆర్కు రైతు అంటే మొదలు, రేవంత్కు రైతులంటే చివర. కేసీఆర హయాంలో రైతులకు సమస్యలే లేవు. కరెంటు, నీళ్లు పుష్కలం. మెదక్ సస్యశ్యామలంగా మారింది. కానీ ఇప్పుడు కరెంటు పోతోంది. ఈ సభలో కరెంట్ పోవడం దీనికి నిదర్శనం. నాలుగు నెలల కాలంలో రైతులను రాచి రంపాన పెట్టింద్రు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. పంటకు నిప్పుడు పెడుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కనీసం పరామర్శించడం లేదు. 4 వేల పింఛన్ ఇస్తామని చెప్పిన రేవంత్ 42 లక్షల మంది అవ్వాతాతలను మోసం చేసింది. కేసీఆర్ మాట మీద నిలిచి పింఛన్ మొత్తాన్ని 2వేలకు పెంచిండు. కాంగ్రెస్ ఆ పింఛన్ కూడా ఎగ్గొట్టింది. అన్నవస్త్రం కోసం ఆశపడితే ఉన్నవస్త్రం పోయిందట. మాట తప్పిన కాంగ్రెస్కు అవ్వాతాతలు గట్టిగా బుద్ధి చెప్పాలి. కడుపులో పెట్టుకున్న కేసీఆర్ను సాదుకోవాలి. హామీలపై అసెంబ్లీలో మేం ప్రభుత్వాన్ని నిలదీయాలంటే, మెడలు వంచాలంటే బీఆర్ఎస్ను గెలిపించాలి. కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతు కావాలి. ప్రశ్నించే గొంతును గెలిపించాలి. పార్లమెంటు ఎన్నికల్లో, జీహెచ్ఎంసీ, లోకల్ బాడీ ఎన్నికల్లో కారునే గెలిపించాలి. రేవంత్ ఆడవాళ్లకు నెలకు 2500 ఇస్తామని మోసం చేసిండు. అక్కచెల్లెళ్లు కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గూబ గుయ్యిమనాలి. కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీనీ ఎగ్గొట్టిండు. వచ్చే లక్ష కూడా రావడం లేదు. నిరుద్యోగులకు 4 వేలు ఇస్తామని చెప్పిండు రేవంత్. కానీ అసలు ఆ హామీనే ఇవ్వలేదని డిప్యూటీ సీఎం నిండు అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధం చెప్పిండు. ఆడపిల్లలకు ఇస్తామన్న స్కూటీని కూడా ఇవ్వలేదు. ఇంత మోసం చేసిన కాంగ్రెస్ ఓటు వేస్తే గొర్రె కసాయివాడిని నమ్మినట్టే. బీజేపీ కూడా ఓట్ల కోసం వస్తోంది. రఘునందన్ రైతులకు ఎడ్లు, నిరుద్యోగులకు భృతి ఇస్తామని దుబ్బాక ప్రజలను మోసం చేసి గెలిచిండని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి ఇప్పుడు ఎంపీగా గెలిపించాలని వస్తుండు. హామీలు నిలబెట్టుకోని రఘునందన్కు ఓట్లేస్తారా? పదేళ్ల బీజేపీ పాలనలో పేదరికం, నిరుద్యోగం పెరిగింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. బీజేపీ రాముడిపేరుతో రాజకీయం చేస్తోంది. కేసీఆర్ యాదాద్రి గుడిని అద్భుతంగా కట్టలేదా? ప్రజలకు ఏం చేశారో బీజేపీ చెప్పాలి. కాంగ్రెస్ ఎలక్షన్ కోడ్ రాజకీయాలు, బీజే ఈడీ రాజకీయాలు చెప్తున్నాయి. బీజేపీకి నచ్చితే జోడీ, కాదంటే ఈడీ. వెంకట్రామిరెడ్డి ఉన్నత విద్యావంతుడు. ఇక్కడ పదకొండేళ్లు కలెక్టర్గా పనిచేసిండు. ప్రజల సమస్యలపై అవగాహన ఉంది. ఆయనకు ధనంతోపాటు మంచి గుణం కూడా ఉన్నది. పేద పిల్లలకు ఫీజుల కట్టి ఉన్నత చదువులు చదివిస్తుండు. పేద విద్యార్థుల కోసం వంద కోట్ల విద్యానిధిని ట్రస్టు ఏర్పాటు చేస్తానని చెబుతుండు. ఉచిత ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తానని చెబుతుండు. ఆయన గెలుపు కోసం కార్యకర్తలు కష్టించి పనిచేయాలి. ఫేక్ వార్తలను నమ్మకండి. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. తెలంగాణను తెచ్చిన కేసీఆర్ను కాపాడుకోవాలి. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా పార్టీలు మారుతున్న నేతలపై వరుస కథనాలు జయభేరి ధారాళంగా అందిస్తున్న రోజుకో మలుపు తిరుగుతున్న రాజకీయాల పరిస్థితి చూస్తే బి ఆర్ ఎస్ బిజెపి రెండు కలవబోతున్నాయని సంకేతాలుకు ఊతమిస్తూ కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ఇవ్వాళ దుమారాన్ని రేపుతున్నాయి... దీనిపై దాసోజు శ్రవణ్ ఘాటుగా కామెంట్ చేశారు... ఈ విషయాలపై జయభేరి కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...

# బిఆర్ఎస్.. బిజెపి పొత్తు కుదరబోతుందా..!?

✍ జయభేరి, హైదరాబాద్ :




తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు వలస పక్షులు లాగా మారుతున్న ఈ సందర్భంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేట్ చేసిన దానం నాగేందర్ పార్టీ ఎందుకు మారాడు క్లారిటీగా చెప్పారు... గతంలో అంటే శాసనసభ ఎన్నికల కంటే ముందు బిఆర్ఎస్ తో బిజెపి కలవబోతుంది అని స్వయంగా కేటీఆర్ఏ చెప్పినట్టు దానం నాగేందర్ చేస్తున్న కామెంట్లు సర్వత్ర ఆసక్తిని కలిగించేస్తున్నాయి... ఇక దీనిపై దాసోజు శ్రవణ్ కాంగ్రెస్ ఉప్పు తిని తిని చేదెక్కి కెసిఆర్ గూటికి చేరిన తరువాత కరెన్సీ కట్టలు కాశపడ్డాడు తెలియదు కానీ మొత్తానికి కేసీఆర్ భజన చేస్తూనే కేటీఆర్ అలా అన్నాడు అంటే తాను ముక్కు చెవులు కోసుకుంటాను అని చెప్పడం దేనికి సంకేతం!? రాష్ట్ర రాజకీయాల్లో పరిస్థితి గమనిస్తే పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న ఈ సమయంలోనే కవిత లిక్కర్ కేసులో అరెస్ట్ జైల్లో ఉంటూ మళ్లీ సుప్రీంకోర్టులో తన కొడుకు పరీక్షలు జరుగుతున్నా నేపథ్యంలో బెయిల్ కావాలని చెప్పి కోరుకున్న విషయంపై త్వరలో బెయిల్ రావడం లేదా అనే విషయం ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి... నిజంగా కవితకు బెయిల్ వస్తే కనుక కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నట్టే...

ఇక ఇదే విషయాన్ని దానం నాగేందర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పి ఆ కారణం చేతనే కాంగ్రెస్ గూటికి చేరుతున్నాను అని చెప్పడం నిజంగా తెలంగాణ ప్రజలు ఇలాంటి నాయకులు నమ్మొచ్చా అని ఆలోచిస్తే....

ముమ్మాటికి నమ్మకూడదు అనే జవాబు తప్పకుండా తెలంగాణ ప్రజల్లో నుంచి వస్తోంది.. ఎందుకంటే ఆ పార్టీలో ఉండి అనేక అధికారాల్లో అనుభవించి అధికారం పోగానే ఆరోజున ఈయన ఇలా అన్నాడు అలా అన్నాడు అని చెప్పడం ఏ గూటికి వెళ్తే ఆ పాట పాడడం రాజకీయ నాయకులకు పరిపాట అయిపోతుంది... వినేపద్యంలో అధికార పార్టీ కాంగ్రెస్ ఉన్నందున రేపు కాంగ్రెస్ పార్టీలోని నేతలు కూడా తనతో ఇలా అన్నారని పార్టీ ఒకవేళ మారితే కాంగ్రెస్ లొసుగులను కూడా బయటపెట్టేసే అవకాశం ఉంటుంది కదా.... దాసుసు శ్రవణ్ కుమార్ ఎంతోకాలంగా కాంగ్రెస్ లో ఉంటూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని సేవ చేసిన అక్కడ అవకాశాలు రాకపోవడంతో కెసిఆర్ పంచన చేరిన అదే సంవత్సరంలో కెసిఆర్ అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది...

ఏం చేస్తాం కర్రు కాల్చి తనే వాత పెట్టుకున్నట్టుగా అయింది.. చేసేది ఏం లేక ముందు పోతే నుయ్యి వెనక పోతే గొయ్యి అన్న మాదిరిగా సచ్చినట్టు బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉంటూ వస్తున్న లీకులను అడ్డుకోవడానికి ముక్కు చెవులు కోసుకుంటానని చెప్పడం తెలంగాణ ప్రజల్ని మభ్య పెట్టడమే... వాస్తవానికి ప్రశ్నలు వేసేది రాజకీయ నాయకులే ఆ ప్రశ్నకు మళ్లీ ప్రశ్నను విసిరేది అదే రాజకీయ నాయకులే.... మొత్తానికి తెలంగాణ ప్రజలను తికమకలో పెట్టి ఎవరు నీతి నిజాయితీగల నాయకులు అర్థం కాని పరిస్థితుల్లో ఏదో ఒక పార్టీకి ఓటు వేస్తాన్లే అన్న ఆలోచనకు రావాల్సి వస్తుంది...

**ఇక తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు త్వరలో రాబోతున్న నేపథ్యంలో రాజకీయంగా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్న సందర్భంలో కారు పార్టీ పూర్తిగా ఖాళీ అయ్యే ప్రమాదం కనిపిస్తోంది... అధికారం ఉన్నన్ని రోజులు కేసీఆర్ పంచన చేరిన ఈ నాయకులే ఇప్పుడు అదే పార్టీలోని లోసుగులను చెబుతూ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన రోజే టికెట్ ఆశించి మళ్లీ అధికారం కోసం ప్రజల్లోకి వచ్చిన ఇలాంటి నాయకులను ప్రజలు నిలబెడతారు ఓడిస్తారు అది ప్రజాభిప్రాయానికి వదిలేయాలి...**

ఏకంగా మాజీ సీఎం అధికారం కోల్పోయిన తర్వాత ఫామ్ హౌస్ నుంచి బయటికి వచ్చి పొలం బాట పట్టడం రైతుల గురించి మాట్లాడడం తులం బంగారం గురించి మాట్లాడడం నిజానికి ధర్నాలు చేయొద్దు ప్రతిపక్షాలు ఉండొద్దు అనుకునే ఆలోచనలతో మిగిలిన మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ప్రతిపక్షంలో కూర్చుని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాడు అర్థం కావడం లేదు... ఇదే విషయాన్ని అధికార పార్టీ కాంగ్రెస్ ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి మొత్తానికి ఫామ్ హౌస్ నుంచి బయటికి వచ్చేలా ప్రజలు నిర్ణయించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.... ప్రతిపక్ష పార్టీ అంటే కనీసం ఆ బాధ్యత ఉండాలి సమస్యలు లేవనెత్తి ప్రభుత్వానికి చూపితే ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతుంది అని చురకలు అంటించాడు...

**మొత్తానికి త్వరలో బిజెపి పార్టీ బీఆర్ఎస్ తో కలవబోతుందా అనే అన్ని ప్రశ్నలకు సమాధానం మరో రెండు మూడు రోజుల్లో సుప్రీంకోర్టులో కవిత మెయిల్ పిటిషన్ పాస్ అవుతుందో లేదో అన్న విషయం మీదనే పూర్తిగా ఆధారపడి ఉంది... ఒకవేళ కవిత ఒక బెయిల్ దొరికితే కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ బిజెపికి సపోర్ట్ చేస్తున్నట్టే లెక్క అని తెలంగాణ ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నారు... ఒకవేళ బెయిల్ రాకపోతే ఈ మాట అవాస్తవమేనని కేవలం దానం నాగేందర్ రాజకీయ లబ్ధి కోసమే ఇలా మాట్లాడాడని అనుకోవచ్చని తెలంగాణలో రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు..**

మొత్తానికి రాజకీయం ఏమో తెలియదు గానీ ముక్కు చెవులు కోసుకుంటా అనే మాట వినపడుతున్నప్పుడు మరో ఇతిహాసానికి తెరతీస్తున్న టిఆర్ఎస్ నాయకులు ఏం చేయాలో అర్థం కాక ఇలా ముక్కు చెవులు కోసుకుంటా అంటున్నారు అని జనాలు చురకలంటిస్తున్నారు...



✍ కదారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## కవితను ప్రశ్నించనున్న సీబీఐ

లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్లో అవినీతిపై సీబీఐ కేసు, మనీ లాండరింగ్ పై ఈడీ కేసులు నమోదయ్యాయి. సీబీఐ గతంలో కవిత ఇంటికి వచ్చి స్టేట్ మెంట్ రికార్డు చేసుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ఫిబ్రవరి 22న సీబీఐ కవితకు సీబీఐ జారీ చేసింది. ఫిబ్రవరి 26న తమ ఎదుట హాజరుకావాలని ఫ్రెష్ గా సమన్లు పంపింది. కానీ కవిత తాను బిజీగా ఉన్నానని.. తన పిటిషన్ సుప్రీంకోర్టులో ఇంకా పెండింగ్ లో ఉందన్న కారణాలతో హాజరు కాలేదు. 2022 జులై తర్వాత లిక్కర్ స్కాం వెలుగులోకి రాగా.. దాదాపు ఐదు నెలల తర్వాత అదే ఏడాది డిసెంబర్ లో తొలిసారి సీబీఐ కవితకు నోటీసులు జారీ చేసింది. 2022, డిసెంబర్ 11న తొలిసారి సీబీఐ కవితను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో విచారించింది. సీఆర్పీసీ 160 ప్రకారం సాక్షిగా సుమారు ఏడు గంటలకు పైగా ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసింది. తర్వాత సీఆర్పీసీ 91 కింద ఈ కేసుకు సంబంధించిన ఏవైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరుతూ నోటీసులు ఇచ్చింది. ఆ తర్వాత సీబీఐ నోటీసులు ఇచ్చినా కవిత హాజరు కాలేదు. కోర్టులో ఉన్న తన పిటిషన్ను కారణంగా చూపించారు. అయితే సీబీఐ అరెస్టు చేయలేదు. ఈడీ అరెస్టు చేయడంతో పాటు.. జైల్లో ఉండటంతో ప్రశ్నించేందుకు అనుమతి కోసం.. కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈడీ అరెస్టు చేయక ముందే ఆమె ఢిల్లీలో పలుమార్లు విచారణకు హాజర్యాయరు. మూడు సార్లు.. 28 గంటల పాటు విచారణకు హాజరైన కవిత నుంచి ఈడీ కే స్టేట్ మెంట్ ను రికార్డు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం, సౌత్ గ్రూపు ఏర్పాటు, సౌత్ గ్రూప్ ఆప్ మధ్య జరిగిన వ్యవహారాలు, ఒప్పందాలు, సౌత్ గ్రూపులో కవిత పాత్ర, పెట్టిన పెట్టుబడులు, ముడుపులుగా ఇచ్చిన డబ్బులు, స్కాంలో భాగస్వాములైన నిందితులతో జరిపిన సమావేశాల గురించి సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నలపై కవిత ఇచ్చిన సమాధానాలతో రూపొందించిన పత్రాలపై సంతకాలు కూడా తీసుకున్నారు. ఆ తర్వాత ఎప్పుడూ నోటీసులు జారీ చేయలేదు. నేరుగా సోదాలకు వచ్చి అరెస్టు చేసింది. కవిత తన కుమారుడికి పరీక్షలు ఉన్నందున మధ్యంత బెయిల్ కావాలని కోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్పై గురువారం విచారణ పూర్తి అయింది. తీర్పు రిజర్వ్ చేశారు. సోమవారం న్యాయమూర్తి తీర్పు ప్రకటించాల్సి ఉంది. ఈ లోపే సీబీఐ.. తమ కవితను ప్రశ్నించాల్సి ఉందని పిటిషన్ వేయడంతో బెయిల్ పిటిషన్ పై తీర్పు అనుకూలంగా వస్తుందని చెప్పలేమని కవిత వర్గీయులు అంటున్నారు. కవితను సీబీఐ ఎప్పుడు ప్రశ్నిస్తుందో స్పష్టత రావాల్సి ఉంది.

## కాంగ్రెస్ లో చేరిన శ్రీశైలం గౌడ్

శ్రీశైలంగౌడ్ మాంచి పేరుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కుత్బుల్లాపూర్లో రెండో స్థానంలో నిలిచారు. ఆయనకు లక్షకు పైగా ఓట్లు వచ్చాయికుత్బుల్లాపూర్లో ఓడిపోయిన ఆయన.. మల్కాజిగిరి లోక్ సభ టిక్కెట్ ను ఆశించారు. కానీ ఆ సీటును ఈటల రాజేందర్ కు ఇచ్చారు. అప్పట్నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హన్మంతరావు, పట్నం మహేందర్ రెడ్డి తదితరులు కూన శ్రీశైలం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. 1992 నుంచి యూత్ కాంగ్రెస్లో ఉన్న ఆయన 2009లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ రాకపోవడంతో ఇండిపెడెంట్ గా పోటీ చేశారు. ప్రజల మద్దతుతో గెలిచారు. కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగాఉన్నారు. 2021లో బీజేపీలో చేరి 2023లో కుత్బుల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ టికెట్ ఆశించిన కూన శ్రీశైలంకు పార్టీ మొండి చేయి చూపింది. దీంతో ఆయన గత కొద్ది రోజులుగా పార్టీపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో సమావేశం నిర్వహించిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోనే కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉంది. శ్రీశైలంగౌడ్ రావడంతో కాంగ్రెస్ గెలుపు తేలిక అవుతుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు సీటుపై ప్రధాన పార్టీల మధ్య రసవత్తర పోరు సాగుతోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ తమ అభ్యర్థులను ప్రకటించాయి. ప్రచారంలో ఆయా పార్టీల అభ్యర్థులు దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ నుంచి సునీతా మహేందర్రెడ్డి బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి ఈటెల రాజేందర్, బీఆర్ఎస్ నుంచి రాగిడి లక్ష్మారెడ్డికి ఛాన్స్ ఇచ్చింది. ఈ సీటును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రేవంత్ రెడ్డి సిట్టింగ్ సీటు కావడంతో గెలుపు లక్ష్యంగా పెట్టుకున్నారు. 2009 నుంచి ఇప్పటివరకు మల్కాజ్గిరి పార్లమెంటు నుంచి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఒకసారి టీడీపీ విజయం సాధించింది. దీని పరిధిలోకి మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్, ఎల్బీ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి.

## 7, 8 తేదీల్లో వానలు

✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 5 :

భానుడి ఉగ్రరూపంతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఫిబ్రవరి చివరి మాసం నుంచే ఎండల తీవ్రత ఉండగా... ఏప్రిల్ ఎంట్రీ కావటంతో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటిపోయాయి. రాబోయే రోజుల్లో మరింత ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. అత్యవసర పనులు అయితే తప్పా... మధ్యాహ్నం సమయంలో అసలు బయటికి వెళ్లవద్దని సూచిస్తున్నాయి. మరోవైపు వడగాల్పుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుంది. చాలా మండలాల్లో వడగాల్పులు వీస్తున్నాయి. ఫలితంగా వడదెబ్బ కేసులు కూడా పెరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే.... తెలంగాణకు చల్లని కబురును మోసుకొచ్చింది వాతావరణశాఖ. ఓవైపు మండుతున్న వేసవితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా... తాత్కాలిక ఉపశమనం కలిగించేలా కూల్ న్యూస్ చెప్పింది. ఈ ఏప్రిల్ 7, 8 తేదీల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను కూడా జారీ చేసింది. ఈ మేరకు తాజా బులెటిన్ ను విడుదల చేసింది.హైదరాబాద్ వాతావరణ కేంద్రం( తాజా బులెటిన్ ప్రకారం... ఏప్రిల్ 7వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసేఅవకాశం ఉందని పేర్కొంది. అయితే ఏప్రిల్ 8వ తేదీన పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడొచ్చని తెలిపింది. గాలి వేగం గంటకు 30 40 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వివరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఇక ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 08.30 గంటల లోపు పలు ప్రాంతాల్లో కూాడా వర్షాలు పడొచ్చని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్ల, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 10వ తేదీన తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే ఛాన్స్ ఉందని ఓ ప్రకటనలో వివరించింది.తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చి నెల నుంచి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల నమోదవుతోంది. మార్చిలో మధ్య వాతావరణం సాధారణ స్థితికి చేరినా చివరి వారం నుంచి అధిక ఉష్ణోగ్రతలుకొనసాగాయి. ఏసీలు, కూలర్లకు డిమాండ్ పెరిగింది. దేశ వ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదయ్యే రాష్ట్రాల్లో ఏపీ తెలంగాణలు కూడా ఉన్నాయని ఇప్పటికే ఐఎండి ప్రకటించింది. గత ఏడాది కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయనే హెచ్చరికలతో జనం బెంబెలెత్తి పోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా అధిక ఉష్ణోగ్రతలతో హెచ్చుతగ్గులు కూడా అధికంగా నమోదైనట్లు అమెరికన్ వాతావరణ అధ్యయన సంస్థ క్లైమేట్ ప్రకటించింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఏపీ, తెలంగాణల్లో వాతావరణాల్లో వస్తున్న మార్పులను విశ్లేషించారు. 1970 జనవరి 1 నుంచి 2023 జూన్ 30వరకు 53ఏళ్ల పాటు దేశంలో ఉష్ణోగ్రతలలో వచ్చిన మార్పులను అత్యాధునికి పద్ధతుల్లో విశ్లేషించారు. యాభై ఏళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి.

# ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

- ఎమ్మార్పీఎస్ యువనేత కుండ భానుచందర్

**జయభేరి, మేడ్చల్ :**

భారతదేశంలోని షెడ్యూల్ కులాల అణగారిన వర్గాల హక్కులతో పాటు అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబూ జగ్జీవన్ రామ్ అని అంబేద్కర్ యువజన సంఘం యువనాయకుడు కుండ భానుచందర్ అన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మిని ట్యాంక్ బండ్ పై ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం, కుండ భానుచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుర్పించడం జరిగింది. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకొని యువకులందరూ ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగ కుండ భానుచందర్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చట్టాలను రూపకల్పన చేసి హక్కులు అందించడంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో కృషి చేశారని భాను చందర్ అన్నారు. అలాగే కార్మిక శాఖ మంత్రిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా, పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం చట్టసభల్లో పోరాడిన గొప్ప నాయకుడు జగ్జీవన్ రామ్ గారు, ఆయన పోరాటం ద్వారా పొందిన మేలు ఎప్పటికీ మర్చిపోలేనిదని భానుచందర్ అన్నారు. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, మంత్రిగా 50 ఏండ్ల గొప్ప పార్లమెంటరీగా 30 ఏళ్లు కేంద్రమంత్రిగా వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తూ ఓటమెరుగని మహానేతగా ప్రపంచ రికార్డు పొందిన వ్యక్తి అలాగే హరిత విప్లవ సృష్టికర్త యుద్ధ రంగ వ్యూహకర్త మన జగ్జీవన్ రామ్ అని ఆయన కొనియాడారు. ప్రతి ఒక యువత ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కుండ భానుచందర్ యువకులకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ 5వ వార్డ్ యువ నాయకులు కుండ భానుచందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దప్పు నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పొట్టోల రవి, అడ్వకేట్ రాజులు, దప్పు మల్లికార్జున్, బైండ్ల ప్రవీణ్, బేరి రాకేష్, తాండ్ర మహేష్, బేరి కిరణ్ బేరి ప్రభాకర్, బెగరి కిషన్, రాజు రెడ్డి, దాగిళ్ళ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.





## "జన జాతర" బహిరంగ సభను జయప్రదం చేద్దాం

- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సత్తాను దేశానికి చాటుదాం
- తుక్కుగూడ బహిరంగ సభలో భారీగా పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు తుంగతుర్తి రవి పిలుపు

**జయభేరి, మేడిపల్లి :**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నేడు తుక్కుగూడలో నిర్వహిస్తున్న"జన జాతర" భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కాంగ్రెస్ నాయకులకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం పాల్గొని భారత దేశ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఉచిత హామీలను, ఎన్నికల మేనిఫెస్టోను విడుదల తుక్కుగూడ "జన జజాతర"మహా సభ వేదికగా విడుదల చేయబోతుందని, కాంగ్రెస్ అధినాయకత్వంతో పాటు, రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజాప్రతినిధులు, పాల్గొంటున్న భారీ బహిరంగ సభలో పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని జన జాతర మహాసభను విజయవంతం చేయాలని తుంగతుర్తి విజ్ఞప్తి చేశారు.



## కాంగ్రెస్ గూటికి భాస్కర్ యాదవ్..?

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మేడ్చల్ లో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగులనుంది అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. 10 సంవత్సరాలు తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి అధికారం కోల్పోవడంతో ఒక్కొక్కరుగా పార్టీని విడిపోతున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి గెలిచిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవ్వడంతో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తన రాజకీయానికి పదనుపెడుతూ గతంలో సుధీర్ రెడ్డితో సన్నిహితంగా మెలిగిన నాయకులను ఒక్కొక్కరిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నాడు. దింతో బిఆర్ఎస్ పార్టీని విడుతున్న నాయకులను కపడుకోలేక మాజీ మంత్రి మల్లారెడ్డికి పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికే మేడ్చల్ జడ్పిటిసి శైలజ, పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు పార్టీ విడి కాంగ్రెస్ లో చేరగా తాజాగా వారి బాటలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ కాంగ్రెస్ గూటికి చేరబోతున్నట్టు మేడ్చల్ లో ప్రచారం జరుగుతుంది. భాస్కర్ యాదవ్ కు రాజకీయ గురువైన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందనే హామీతో సుధీర్ రెడ్డి సమక్షంలో చేరనున్నట్లు తెలుస్తుంది.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**

భారత తొలి ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం అందరికి అందరికి స్ఫూర్తి అని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఒకవైపు స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి కార్మిక శాఖా మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, దేశంలో హరిత విప్లవం విజయవంతం కావడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. జగ్జీవన్ రామ్ అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దళిత వర్గాల అభ్యున్నతికి హక్కుల కొరకు కృషి చేసిన మహనీయులు జగ్జీవన్ రామ్ అని దేశంలో ఎక్కువ కాలం క్యాబినెట్ మంత్రిగా కొనసాగడమే కాకుండా ఐదు దశాబ్దాల పాటు చట్ట సభ సభ్యునిగా కొనసాగిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కి సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, మున్సిపల్ అధికారులు రాధా కృష్ణ రెడ్డి, రామ్ చందర్, శంకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఘన నివాళులు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**జయభేరి, కాప్రా :**

హౌసింగ్ బోర్డ్ లో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భముగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. ఆయన జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- గుండ్లపోచంపల్లిలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మద్దుల శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**


పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఇఫ్తార్ విందుల ఏర్పాటు వల్ల మత సామరస్యం పెంపొందడంతో పాటు దైవ చింతన, ప్రార్ధనల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, భేరి బాలరాజు, అమరం హేమంత్ రెడ్డి, నాయకులు సురేందర్ గౌడ్, సొంగారి సత్తిరెడ్డి, శ్రీహరి, అక్బర్, ఇర్ఫాన్, సల్మాన్, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, సుందర్ రామా రాజు తదితరులు పాల్గొన్నారు.





## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషీ చేయాలి

- మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడుంగణేష్



**జయభేరి, మేడ్చల్ :**

అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు, మాజి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని కౌన్సిలర్ తుడుం గణేష్ కొనియాడారు. శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులో కౌన్సిలర్ తుడుం గణేష్ అధ్వర్యంలో పలువురు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా కౌన్సిలర్ గణేష్ మాట్లాడుతూ దళితులు ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో క్రుషి చేసి, చరిత్రలో నిలిచి పోయిన నాయకుడు జగ్జీవన్ రామ్ అని ఆయన అన్నారు. కులరహిత సమాజం కోసం బాబూ జగ్జీవన్ రామ్ ఎంతో పాటుపడ్డారన్నారు. ఆర్ధికంగా దళితులను అభివృద్ధి లోకి తీసుకువచ్చేందుకు పార్లమెంట్ లోనే ఎంతో క్రుషి చేశారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, నరేష్, కుమార్, పవన్, సాయి, నాగరాజ్, భాస్కర్, సురేష్, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు సత్యాగ్రహం దీక్షను విజయవంతం చేయండి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని బస్ స్టాండ్ దగ్గర నేడు శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు రైతు సమస్యలపై "రైతు సత్యాగ్రహం దీక్ష" భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షను విజయవంతం చేయాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ రైతుల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన పిలుపుమేరకు కరువు నెలకొన్న గ్రామాల్లో పంట నష్టం వివరాలు సేకరించి, రైతులకు నష్టపరిహారం ఎకరానికి 25,000 అందజేయాలని, రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహించే కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ అన్ని విభాగాల నాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, రైతు సమన్వయ సమితి నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కౌన్సిలర్ కొడె మహేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**జయభేరి, మేడ్చల్ :**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మేడ్చల్ పట్టణంలోని గౌస్ పాక్ చిల్లా దర్గా వద్ద ఇఫ్తార్ విందు, తదనంతరం నమాజ్ చదివిన ముస్లిం సోదరులు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో చేసే ఉపవాసదీక్షలు స్ఫూర్తిదాయకమని కొడే మహేష్ కురుమ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహమ్మద్ సాబేర్, షేక్ ఇబ్రహీం, సయ్యద్ అఖిల్, మహమ్మద్ యూనుస్ పాషా, రఫీక్, ఆబెద్, ఉమ్మర్, అక్రమ్, హైమద్, హుస్సేన్, లాయక్ ఆలీ, కమలుద్దీన్, మోలానా, మాజిద్, బబ్లూ, రంజు, షాను, అప్పు, సోను, సమీర్, సోహెల్, ఆమీర్, అర్షద్, అజయ్, అన్ను, సోహెల్, ఆలీ మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొడే నాగేందర్ కురుమ, పెంజర్ల భాస్కర్ యాదవ్, మొలంగిరి విజయ్ కుమార్ చారి, మనోజ్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీ విగ్రహం ధ్వంసం



**జయభేరి, మేడ్చల్ :**

భారతీయుల హిందూ సంరక్షణకు అధిపతిగా భావించే ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ధ్వంసమైన సంఘటన మేడ్చల్ పట్టణంలో చోటుచేసుకుంది. మేడ్చల్ అరేకటిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న సంఘం నాయకులు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ సిఐ సత్యనారాయణ కు పిర్యాదు చేశారు.





# టీఎస్ ఆర్టీసీ కార్గో సేవల ను వినియోగించుకోండి

▸▸ జోన్ డిప్యూటీ సిటీఎం మధుసూదన్

**జయభేరి, ఏప్రిల్ 5 :**

టీఎస్ ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ ద్వారా ప్రయాణికులకు పలు రకాల సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా భద్రాచలం లో శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలు నూతనంగా వివాహం చేసుకున్న దంపతులకు అందించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా కార్గో గ్రేటర్ హైదరాబాద్ జోన్ డిప్యూటీ సిటీఎం మధుసూదన్ మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనా ర్ ఆదేశాల మేరకు భద్రాచలం లోని ఆలయ కమిటీ మరియు కార్గో ఆర్టీసీ ఒప్పందం కుదుర్చుకున్నాయని. ఇందులో భాగంగా సీతారాముల కల్యాణం చూడలేని వారు అక్కడి ముత్యాల తలంబ్రాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు గాను 151 రూపాయలు చెల్లించాలని ఈ అవకాశం ఈ నెల 17 వరకు ఉంటుందని చెప్పారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని వారు సూచించారు. పూర్తి వివరాలకు 9959226144, 9154298832, 800873688 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాకింపేట డిపో మేనేజర్ భవభూతి, సికింద్రాబాద్ రీజియన్ ఏటీఎం వెంకట్రామన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జె ఎస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 17 క్వింటాల పిడిఎఫ్ బియ్యం పట్టుకున్న పోలీసులు



**జయభేరి, దేవరకొండ :**

నమ్మదగిన సమాచారం మీద దేవరకొండ మండలం లోని సభవత్ తండా లో సభవత్ కొండల్ ఇంట్లో 17 క్వింటాల పిడిఎఫ్ బియ్యం ఉన్నవి అని సమాచా రంతో వెళ్లి అక్కడ బియ్యం అక్రమంగా తరలించేందుకు రంగం సిద్ధం చేయాగ పోలీసులు అట్టి బియ్యం ను స్వాధీనపరచుకొని సివిల్ సప్లై ఇంచార్జి DT శ్రీనివాస్ రిపోర్ట్ పై కొండలపై కేసు నమోదు చేయ్యడం జరిగిందని తెలియజేసినారు.

# వివిధ సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

వివిధ సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ అనంతరం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం ఏప్రిల్ ఫూల్ మాసం కాదు ఇ అని ఇది మహనీయుల మాసం వారోత్సవాలు జరుపుకునే మాసంగా ఉంటుందని అదేవిధంగా బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల పోరాట యోధుడు, బ్రిటీష్ సైన్యంలో ఉన్నారు మరియు 1889 90 నాటి చిన్‌లుషాయ్ యాత్రలో చేసిన సేవలకు గాను అప్పటి వైస్రాయ్ లార్డ్ లాన్స్డౌన్ ద్వారా విక్టోరియా మెడల్ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఆర్పిఎస్ ముదిగొండ ఎల్లేష్, ఎస్ సి సెల్ ఎర్ర విజయ్, నియోజకవర్గంఎస్బిఐ బ్యాంక్ అధ్యక్షుడు ఎన్ వి టి, డివైజేఏసీ ఎర్ర కృష్ణ , జర్నలిస్ట్ జంతుక లింగం, టియుడబ్ల్యూ జే ఐజేయు మహేష్ పేర్ల, తారి గోవర్ధన్,ముద్దిగొండ హరిదాసు, కోమ్ము ఉదయ్, కోర్ర కిషన్ దేవరకొండ వీడియో మరియు ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షులు ఇండియన్ స్టూడియో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ను అభినందించిన జిల్లా ఎస్పి రోహిత్ రాజ్

క్యాష్ రివార్డ్ తో పాటు ప్రశంసా పత్రం అందజేత



**జయభేరి, ఇల్లందు:**

ఇల్లందు మండలంలోని కోటిలింగాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లిన వ్యక్తిని సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఇల్లెం దుకు చెందిన కానిస్టేబుల్ నాగరాజును ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. నాగరాజుకు ఈ సందర్భంగా క్యాష్ రివార్డ్ ఇవ్వడంతోపాటు ప్రశంసా పత్రం అం దజేశారు.నాగరాజును పలువురు పోలీస్ అధికారులు సిబ్బంది అభినందించారు.

# ప్రతి భారతీయుడి విషయంలో పొదుపు మన రక్తంలోనే ఉంది

- విజ్ఞాన శాస్త్రానికి (సైన్స్ కు) లింగభేదం లేదు. విషయం పరిజ్ఞానం, ప్రతిభ ఉందా లేదా అనేదే ముఖ్యం డాక్టర్ టెస్సీ థామస్
- చంద్రయాన్ మిషన్ స్థితిస్థాపకతకు ఉత్తమ ఉదాహరణ: శ్రీమతి కల్పనా కాళహస్తి
- ISROలోని ఇద్దరు అద్భుతమైన మహిళా అంతరిక్ష శాస్త్రవేత్తలతో FLO హైదరాబాద్ "స్టెల్లార్ జర్నీస్" సెషన్ను నిర్వహించింది.




**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 05 :**

ఇస్రో యొక్క ప్రతి ప్రాజెక్ట్కి మహిళా శాస్త్రవేత్తలు, ఇం జనీర్లు సహకరిస్తున్నప్పటికీ, పురుషులు, మహిళలు, అబ్బాయిలు, బాలికలు సమాన పాత్రలు పోషించారు. ఇది సమిష్టి కృషి. చంద్రయాన్3 యొక్క విజయం పురుషులు, మహిళల సమిష్టి కృషికి పరాకాష్ట అని భారతదేశాన్ని చంద్రునిపై ఉంచిన ఇంజనీర్ కల్పనా కాళహస్తి, 150 మందికి పైగా ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేష న్ (FLO) సభ్యులను ఉద్దేశించి 'స్టెల్లార్ జర్నీస్' అనే సెషన్లో శుక్రవారం రాజ్భవన్ రోడ్ లో ప్రసంగించారు. డాక్టర్ టెస్సీ థామస్ మాట్లాడుతూ.. 'నేను చాలా సంవత్సరాల క్రితం DRDO లో చేరినప్పుడు, కేవలం 1 లేదా 2% మంది మహిళలు మాత్రమే పనిచేసేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. 12 నుంచి 15% మహిళలు పనిచేస్తున్నారు. మహిళలు ఇప్పుడు ముందుండి నడిపిస్తున్నారు. వ్యవస్థ నెమ్మ దిగా అభివృద్ధి చెందుతోంది. విజ్ఞాన శాస్త్రానికి (సైన్స్ కు) లింగభేదం లేదు. విషయం పరిజ్ఞానం, ప్రతిభ ఉందా లేదా అనేదే ముఖ్యం. ముఖ్యమైనది జ్ఞానం, ప్రతిభ, సామర్థ్యం, మీ సానుకూల దృక్పథం మరియు మీ నిబద్ధత, లింగం కాదు. ISRO లేదా DRDO వద్ద, పురుషులు, మహిళలు ఇద్దరూ ఉమ్మడి లక్ష్యం కోసం కలిసి పని చేస్తాము అన్నారు. FLO ఆహ్వానం మేరకు అత్యంత ప్రసిద్ధ మహిళా అంతరిక్ష శాస్త్రవేత్త లు ఇద్దరూ శుక్రవారం హైదరాబాద్లో వచ్చారు. వారు FLO చైర్పర్సన్ శ్రీమతి ప్రియా గజ్దర్తో ఒక చర్చ కా ర్యక్రమంలో సంభాషణలో ఉన్నారు. మేము పనులు చేయడం ద్వారా నేర్చుకుంటాము. అపజయాలు మనల్ని ఆపలేవు. కొన్ని విషయాల్లో విఫలమైన ప్ర తిసారీ బాగా ఎదుగుతాం. మేము ప్రయత్నిస్తాము, విఫలమవుతాము, నేర్చుకుంటాము, తిరిగి నేర్చుకుం టాము, తిరిగి వస్తాము, మా ప్రయాణం కొనసాగు తుంది. ISROలోని ప్రతి శాస్త్రవేత్త అటువంటి పరిస్థి తులను నిర్వహించడానికి బాగా శిక్షణ పొందారు, అని ISRO యొక్క అత్యంత ప్రశంసలు పొందిన శాస్త్రవేత్తలు పంచుకున్నారు.

అత్యంత ప్రసిద్ధ క్షిపణి మనిషి డాక్టర్ అబ్దుల్ కలాం మా గురువు. ఆయన నుంచి మనం నేర్చుకున్నది 'వినయం'. అతను మన దేశంలోనే కాదు, ప్రపం చవ్యాప్తంగా ఉన్న మొత్తం శాస్త్రీయ సమాజానికి స్ఫూర్తినిచ్చాడు. ముందు ఫెయిల్ అయితే ఇబ్బంది లేదు, మళ్లీ అదే తప్పు చేస్తే ఒప్పుకోమని చెప్పేవా రు. లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, లక్ష్యంతో ఎలా ఉండాలో ఆయన మా కు నేర్పించారు అన్నారు. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ 'మీడియంబడ్జెట్ హాలీవుడ్ సినిమా తీయడానికి అయ్యే ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో మూన్ల్యాండర్ను నిర్మించడం భారత్కు ఎలా సాధ్యం? ఇది ఆర్థిక క్రమశిక్షణా, మెరుగైన వనరుల సమీకరణా, లేక ప్రసిద్ధ భారతీయ జుగాడా? అని ప్ర శ్నించినప్పుడు సమాధానమిస్తూ 'ప్రతి భారతీయుడి విషయంలో పొదుపు మన రక్తంలోనే ఉందని శ్రీమతి కల్పన అన్నారు. మా లక్ష్యం ఏమిటో మాకు తెలుసు, మా వనరులు, సామర్థ్యాలు ఏమిటో మాకు తెలుసు. మేము కలిగి ఉన్నవాటిలో ఉత్తమంగా చేయవలసి వచ్చింది, మేము సరిగ్గా చేసాము. మేము ప్రాజెక్ట్ నివే దికలను రూపొందించినప్పుడు, ప్రాజెక్ట్ యొక్క సమ ర్థత, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కొత్తగా ఏమి చేయాలనే దాని కోసం చూస్తాము అని Ms కల్పన అన్నారు. మేము స్వయం సమృద్ధిగా ఉన్నాము. అంగబలం మా ఆస్తి అని ఆమె తెలిపారు. క్షిపణుల ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి ఏమి ప్రేరేపించింద నే ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుత సందర్భంలో ఈ రోజు అంత పెద్ద విషయం కాకపోవచ్చు, కానీ మీరు క్షిపణుల ప్రపంచంలోకి అడుగుపెట్టినప్పుడు, ఇది చాలా అసాధారణమైన మరియు సాహసోపేతమైన ఎంపికగా ఉండిందనుకుంటున్నాం. ఈ ప్రశ్నకు డాక్టర్ టెస్సీ బదులిస్తూ 'ఇది నా చిన్ననాటి కల. నేను మిస్సైల్ ప్రపంచం పట్ల ఆకర్షితుడయ్యాను. నేను ఇంటి నుండి బయటికి పరిగెత్తుకుంటూ ఆకాశంలో ఎగురుతున్న విమానాలను చూస్తూ ఉండేదానిని.



4 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత చంద్రుని పై దిగే ప్రక్రియ సాఫీగా సాగుతుందనే ఆశతో ప్రాజెక్టును ప్రారంభించడం నిజంగా సవాలుగా మారింది. ఇది అధిక వేగంతో కక్ష్యలో తిరు గుతోంది. ఇది సెకనుకు 1.6 కి.మీ వేగంతో పరిభ్రమి స్తోంది. మేము వేగాన్ని నియంత్రించి చంద్రుని ఉపరి తలంపై సాఫీగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది, తద్వారా పరికరాల పనితీరు ప్రభావితం కాకూడదు. మేము ఒక తెలివైన ల్యాండర్ని నిర్మించాము. ఈ మిషన్ దృఢత్వానికి ఉత్తమ ఉదాహరణ అని శ్రీమతి కల్పన అన్నారు. చంద్రుని వలసరాజ్యంపై మరో ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ, సాఫీగా ల్యాండింగ్ చేయడం ఆ దిశగా మొదటి అడుగు అని అన్నారు. అప్పుడు మేము దానిని మానవ మిషన్లతో చేరుకుంటాము, అక్కడ దిగి, ఒక స్థావరాన్ని ఏర్పాటు చేస్తాము, ఆపై అంతరిక్ష పర్యాటకం లేదా వలసరాజ్యం అనే ప్రశ్న తలెత్తుతుంది. మేము దానిని సాధించడానికి సరైన దిశలో ఉన్నాము.

ముందుగా సభకు స్వాగతం పలికిన ప్రియా గజ్దర్ మాట్లాడుతూ.. మా రోల్ మోడల్స్ ఎవరు? ఈ ఇద్దరు మహిళలు మనందరికీ గొప్ప స్ఫూర్తి. మనం వారి గురించి చాలా విన్నా, చదివినా, వారిని ప్రత్య క్షంగా చూసినప్పుడు, మనాపై శాశ్వతమైన ముద్ర పడుతుంది. బ్రూట్ ఫోర్స్, దూకుడు పోటీకి విలువ నిచ్చే ప్రపంచంలో, FLO, FLO వంటి సంస్థలు మార్పుకు నాంది పలుకుతున్నాయని అన్నారు. FLOలో నా పదవీకాలం ప్రారంభమైనందున ఇస్రో లోని ఈ అద్భుతమైన మహిళలు మమ్మల్ని ఉద్దేశించి మాట్లాడటం కంటే మెరుగైన కార్యక్రమం ఇంకేదైనా ఉంటుందా అని ప్రశ్నించారు? వారు మొత్తం భారత దేశానికి మరియు ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైన గొప్ప మూలం. ఈ సందర్భంగా ఫ్లో సంస్థ సూక్ష్మ, మధ్య, చిన్న తరహా సంస్థ వివిధ స్కీములపైనా ఒక సమగ్రదర్శినిని ఆవిష్కరించారు

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు NVT, సభ్యులతో కలిసి బాబు జగ్జీవన్ రాం పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు NVT మాట్లాడుతూ దేశానికి స్వాతం త్రం తెచ్చి పెట్టిన మహనీయులని మరవరాదని, జగ్జీవన్ రాం గొప్ప సంఘ సంస్కర్తని స్వాతంత్ర సమరయోధుడు అని భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడ మే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడని, అలాంటి మహనీయుల ఆశయ సాధనకై యువత ముందుండాలని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, రాపోలు నిరంజన్, కేతావత్ పంతులాల్ నాయక్, PJ శాంసన్, లీగల్ అడ్వైసర్ ఉమా మహేష్, వైయస్ కరుణాకర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, సలేశ్వర్ యాదవ్, కిషన్ లాల్, డైరెక్టర్ వాసు, శ్రీనివాస్ యాదవ్, హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, చంద్రశేఖర్, వం గురు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వెంకటేష్, కరాటే మాస్టర్ శ్రీను, అజయ్ చంద్ర, డాన్స్ మాస్టర్ జగన్, పవన్, పృథ్వి, డాన్స్ మాస్టర్ బుజ్జి, రజాక్, దేవ్ సింగ్, కార్తీక్, దనుష్, యశ్వంత్, సంజయ్, ప్రసన్న, ఆకాష్ వెన్నల, రాజు క్రీడాకారులు కళా కారులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ హయాంలో దేశం పురోగమిస్తుంది

**జయభేరి, హైదరాబాద్ :**



నాంపల్లి పార్టీ కార్యాలయంలో BRS నాయకులు, ఎంబీసీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివా స్ ని కాషాయ కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్. హాజరైన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాంచందర్ రావు, విఠల్, ఎన్వీ సుభాష్, ఏనుగు సుదర్శన్ రెడ్డి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తాడూరిని పార్టీలోకి సాదరంగా స్వాగతం పలు కుతున్నాం. శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో పా ల్గొన్నారు. హుందాగా వ్యవహరించే నాయకుడు. ఎంబీసీ చైర్మన్ గా పేదలకు ఎంతో సహకారం అందించారు. మోదీని మళ్ళీ ప్రధాని చేయడానికి పార్టీలోకి వస్తున్న తాడూరి శ్రీనివాస్ కి హృదయపూ ర్వక స్వాగతం. తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. మోదీ ప్రపం చంలోనే పేరెన్నికగన్నారు. మోదీ హయాంలో దేశం పురోగమిస్తుంది. కిషన్ రెడ్డి నాకు నచ్చిన నాయకుడు. హుందాతనం తో ఉంటారు. నేను పార్టీలో ఎందుకు చేరాను అంటే... నేను టియారెస్ పెట్టకముందు నుండి కేసీఆర్ తో తెలంగాణ కోసం సంప్రదింపులు చేశాను. ఉద్యమకారులు, బీసీ నా యకులను కేసీఆర్ పక్కన పెట్టారు. ఈటల, బూర నర్సయ్య, సీతారాం నాయక్, విఠల్ బయటికి పంపారు. బీసీ నాయకులను నిర్వీర్యం చేశారు. ఈటల రాజేందర్ గారిని గెలిపించుకుంటాం. బీజేపీ బీసీ ని సీఎం చేస్తాం అని ప్రకటించింది. ఎం బీసీలకు, సంచార జాతులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వమంటే కేసీఆర్ ఇవ్వలేదు. బీజేపీ వినూత్న వర వడిని కొనసాగిస్తుంది. ఈసందర్భంగా ఉప్పల్, జుబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బియారెస్ నాయకులు బీజేపీలో చేరారు.



# తెలంగాణ భవన్ కు వాస్తు మార్పులు..?

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 5 :**

పార్లమెంట్ ఎన్నికలను పరిశీలిస్తే..సారు, కారు, 16 అంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. "ఢిల్లీ వెళ్తారు, గత్తర లేపుతారు, ప్రధానమంత్రి అవుతారు, మోడీని గద్దె దింపుతారు. హస్తినలో చక్రాలు తి ప్పుతారు. అప్పట్లో పీవీ నరసింహారావు, ఇప్పట్లో కల్వకుంట్ల చంద్రశేఖర రావు.." అనే వ్యాఖ్యలు తెగ వినిపించేవి. భారత రాష్ట్ర సమితి అనుకూల మీడియా అయితే చేసిన ప్రచారం అతి అనే స్థాయి కూడా దాటిపోయింది. కేవలం ఐదు సంవత్సరా లలో మొత్తం సన్నివేశం మారిపోయింది. 2018 ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలిచిన భారత రాష్ట్ర సమితి.. 2023 కి వచ్చేసరికి 39 ఎమ్మెల్యేలకు పరిమితమైంది. ఆ ఎమ్మెల్యేలలో ఒకరు మరణించారు. కొందరు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కున్నారు. ఈ ఓటమి నేపథ్యంలో ఒకప్పుడు మంత్రులతో, ఎమ్మెల్యేలతో, ప్రజాప్రతినిధులతో కిటకిటలాడిన తెలంగాణ భవన్ నిర్మానుష్యంగా మారింది. పార్టీలో ఎవరు ఉంటారో, ఎవరు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు వరుస కేసులు, అరెస్టులతో పార్టీ పరువు గంగలో కలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలను నేపథ్యంలో టికెట్ ఇచ్చినా కూడా భారత రాష్ట్ర సమితిలో ఉండే పరిస్థితి లేదు. అందుకు కడియం కావ్య ఉదంతమే తాజా ఉదాహరణ. తెలంగాణలో ఉద్యమ పార్టీగా చెప్పుకున్న భారత రాష్ట్ర సమితికి ఇలాంటి దుస్థితి వస్తుందని కేసీఆర్ కలలో కూడా ఊహించి ఉండరు. పరిస్థితి నానాటికి చేయి దాటుతున్న నేపథ్యంలో కేసీఆర్ గత నెల, ఈ నెలలో ఇప్పటికే మూడుసార్లు ప్రజల్లోకి వచ్చారు. ఇక కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ క్యాడర్ తో సమావే శాలు నిర్వహిస్తున్నారు. సన్నాహక సభల పేరుతో అధికార కాంగ్రెస్ మీద నిప్పులు చెరుగుతున్నారు. కవిత అరెస్టయి తీహార్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్నప్పటికీ అటు కేటీఆర్, ఇటు కేసీఆర్ ఆ వ్యవహారాలు పర్యవేక్షించుకుంటూనే.. పార్టీ కార్య కలాపాలను నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 10 సంవత్సరాలు ఒక వెలుగు వెలిగి.. అంతకు ముందు ఉద్యమ పార్టీగా మన్ననలు అందుకున్న భారత రాష్ట్ర సమితికి ఇంతటి దుస్థితి రావడానికి కారణం ఏంటి? అసలు ఏం జరిగింది? వీటన్నింటికీ గులాబీ శ్రేణులు నోరు మెదపక పోయినప్పటికీ.. తాజా పరిణామాలను చూస్తే తెలంగాణ భవన్ కు వాస్తు మార్పులు చేయాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, నేతల అరెస్టు, ఎమ్మెల్యే, ఎంపీలు వలస వెళ్తుండడంతో.. కేసీఆర్ తెలంగాణ భవన్ వాస్తు పై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ భవన్లోకి ఎంట్రీ తో పాటు ఎగ్జిట్ మార్గాలలో సమూల మార్పులు చేస్తున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటివరకు తెలంగాణ భవన్ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలకు భారత రాష్ట్ర సమితి నేతలు వాయవ్య గేటును ఉపయోగించేవారు. ఇకపై వాయవ్య గేటు నుంచి కాకుండా ఈశాన్య గేటు నుంచి రాకపోకలు సాగించాలని కేసీఆర్, ఇతర భారత రాష్ట్ర సమితి కీలక నేతలకు వాస్తు పండితులు సూచించారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఈశాన్యం గేటు నుంచి రాకపోకలు సాగించేలా కొత్తగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. వాయవ్య గేటు కూడా మూసి వేసినట్టు తెలుస్తోంది. సో.. మొత్తానికి భారత రాష్ట్ర సమితి ఓటమికి ఆ గేటు సరిగా లేకపోవడమే కారణమా? ఇప్పుడు గేటు సరి చేశారు కాబట్టి ఇకపై భారత రాష్ట్ర సమితికి అంతా లాభమే జరుగుతుందా.. పార్లమెంటు ఎన్నికల్లో గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలు చుకుంటుందా? ఏమో దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# మూవీభేరి



# శ్రీవల్లి... ఈ రోజే పుట్టిన జాబిల్లి

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌ని ఐకాన్‌స్టార్‌గా మార్చేసిన సినిమా 'పుష్ప'. అంతేకాదు, దర్శకుడిగా సుకుమార్‌కి పాన్ ఇండియా డైరెక్టర్ హోదాను కట్టబెట్టిన సినిమా కూడా 'పుష్ప'నే. ఇక రష్మిక అయితే.. ఈ సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయింది. ఆ సినిమాలో శ్రీవల్లిగా ఆమె చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. ఓ విధంగా 'పుష్ప' వల్ల కొందరి జీవితాలు సమూలంగా మారిపోయాయనే చెప్పాలి. దాంతో ఇప్పుడు 'పుష్ప 2' 'ది రూల్' కోసం దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఏర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణదశలో ఉంది. ఆగస్ట్ 15న విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రకటించారు కూడా. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను మేకర్స్ మొదలుపెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందనే వచ్చింది. రష్మిక మందన్న పుట్టిన రోజును పురస్కరించుకొని శుక్రవారం శ్రీవల్లి న్యూ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు ధరించి, వెరైటీ ఎక్స్‌ప్రెషన్‌తో మెరిసిపోతున్నది అందాల రష్మిక. ఈ నెల 8న అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: మిరోస్లా క్యూబా బ్రోజెక్. ఇదిలావుంటే.. రష్మిక పుట్టినరోజు సందర్భంగా మరో సినిమా లుక్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. ఆ సినిమానే 'ది గర్ల్ ఫ్రెండ్'. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ సమర్పణలో మాస్ మూవీమేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఆమెకు జోడీగా 'దసరా'ఫేం దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఇందులో రష్మిక కాలేజ్ స్టూడెంట్‌గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా చిత్రీకరణ 60శాతం పూర్తయిందని మేకర్స్ తెలిపారు.




# అర్ధరాత్రి ఐస్‌క్రీం తింటూ హల్‌చల్

సెలబ్రిటీలను చూసినప్పుడు.. 'వీళ్లకేం.. అద్భుతమైన జీవితం' అనుకుంటాం. కానీ వాళ్ల బాధలు వాళ్లకుంటాయి. ఓ విధంగా ప్రశాంతత, స్వేచ్ఛ లేని జీవితం వాళ్లది. అందుకే అప్పుడప్పుడు సామాన్యులుగా బతకడానికి ప్రయత్నిస్తుంటారు కొందరు సెలబ్రిటీలు. హెల్మెట్ పెట్టేసుకొని టూవీలర్‌పై తిరిగేయడం.. బురఖా ధరించి షాపింగులు చేసేయడం.. ఇక్కడ ఫ్రీడమ్ దొరక్క పక్క దేశాలకెళ్లి రోడ్లమీద షికార్లు కొట్టేయడం.. ఇలా అన్నమాట. తాజాగా మన లేడీసూపర్‌స్టార్ నయనతార.. ఓ అర్ధరాత్రి తన కజిన్స్‌తో కలిసి చెన్నయ్ వీధుల్లో షికార్లు చేసింది. ఓ ఐస్‌క్రీం పార్లర్ దగ్గర నిలబడి ఐస్‌క్రీం లాగించేస్తూ హల్‌చల్ చేసింది. ఈ తతంగాన్నంతా తన భర్త విఘ్నేష్ వీడియో తీశాడు. విఘ్నేష్ స్వతహాగా దర్శకుడు కావడం చేత ఆ వీడియోలో క్రియేటివిటీని చొప్పించాడు. నయన్ ఐస్‌క్రీమ్ తింటున్న పార్లర్ ఎదురుగా ఏదో పెద్ద షాప్ ఉంది. ఆ షాప్ బ్రాండ్ అంబాసిడర్ నయనతారే కావడంతో ఆ షాప్ పైన నయన్‌ది పెద్ద ఫ్లెక్సీ ఉంది. ముందు వీడియోలో ఆ ఫ్లెక్సీని చూపించాడు విఘ్నేష్. తర్వాత కెమెరాను అలా.. పాన్ చేసి, నయనతార కజిన్స్‌ని చూపించాడు. వాళ్లు ఆ ఫ్లెక్సీ వైపు చూస్తూ.. అలా పక్కకు తిరిగారు. వాళ్ల పాయింట్ ఆఫ్‌వ్యూలో ఐస్‌క్రీం తింటున్న నయనతార ఎస్టాబ్లిష్ అయ్యింది. ఆమెను చూసిన ఆనందంతో 'మేడమ్..' అంటూ వాళ్లు ఆనందోత్సాహంతో చూస్తుంటే, నయనతార నవ్వుతూ వాళ్లమీద ఐస్‌క్రీమ్ విసరబోయింది. చూడటానికి క్యూట్‌గా ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నది. లేడీ సూపర్‌స్టార్ కదా. ఆ మాత్రం వైరల్ అవ్వడం కామనే.

# 'రామాయణం'కు రెహమాన్ స్వరాలు

రణబీర్‌కపూర్ రాముడి పాత్రలో నితేష్ కుమార్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'రామాయణం' చిత్రం ఇటీవలే ముంబయిలో లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అయోధ్య సెట్‌లో కీలక ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఈ నెలాఖరులో రణబీర్‌కపూర్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నారు. మూడు భాగాలుగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో పలువురు హాలీవుడ్ సాంకేతిక నిపుణులను కూడా తీసుకుంటున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి ఆస్కార్ విజేతలు ఏ.ఆర్.రెహమాన్, హాన్స్ జిమ్మర్ సంగీతాన్నందించబోతున్నారని తెలిసింది. హాన్స్ జిమ్మర్ 'ది లయన్ కింగ్' 'ఇన్‌సెప్షన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించారు. ఈ చిత్రంలో సీత పాత్రలో సాయిపల్లవి నటించనుంది. సన్నీ డియోల్ హనుమంతుడిగా, రావణాసురుడి పాత్రలో కన్నడ హీరో యష్ నటించనున్నారు.





# 'కాంతారా చాప్టర్ 1'లో సప్త సాగరాలు దాటి హీరోయిన్..?

కన్నడ నటుడు రిషబ్‌శెట్టి (Rishab Shetty) స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'కాంతార' (Kantara). 2022లో వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఇదే సినిమాకు తాజాగా ప్రీక్వెల్‌గా రాబోతుంది. 'కాంతార ఏ లెజెండ్' అంటూ ఈ సినిమా రానుండగా.. దీనికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ ఇటీవలే విడుదల చేశారు. 'కదంబాల పాలన సమయంలో ఒక లెజెండ్ జన్మించాడు' అంటూ రిషబ్ లుక్‌ను రివీల్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో నెత్తుటితో తడిచిన దేహంతో రిషబ్ లుక్ భయపెట్టేలా ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఒక సాలిడ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో కన్నడ బ్యూటీ.. సప్త సాగరాలు దాటి ఫేమ్ రుక్మిణి వసంత్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. దీనిపై త్వరలోనే 'కాంతార టీమ్ నుంచి ఆఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు సమాచారం. ఈ సినిమాలో సప్తమి గౌడ, కిషోర్ మరియు ఇతర ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించనున్నారు. హోంబలే ఫిల్మ్స్, కాంతారా సినిమాని నిర్మిస్తుంది. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు. ఇక ప్రీక్వెల్‌గా రానున్న ఈ సినిమాలో రిషబ్ తండ్రి జీవితం, ఆయన చనిపోయి ఎక్కడికి వెళ్ళారు, ఆ పల్లె సంప్రదాయాల వెనుక మూలం ఎక్కడ మొదలయ్యింది, దేవుడు ప్రత్యేకంగా ఒక తెగవాళ్లనే ఎందుకు పూనుతాడు లాంటి అంశాలను హైలెట్ చేసి చూపించబోతున్నట్లు టాక్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com